అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 15 జూన్ 2025 పేజీలు : 04

ప్రతిష్టాత్మకంగా "తల్లికి వందనం" పథకం అమలు

- ఈ పథకం కింద అనర్హులుగా ప్రకటింపబడినవారి అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరించడానికి సచివాలయంలో ప్రత్యేక సేవలు ఏర్పాటు
- తల్లికి వందనం" కింద ఈనెల 20వ తేదీ వరకు సచివాలయాలలో అభ్యంతరాలు/ఫిర్యాదుల స్వీకరణ

- సచివాలయాల్లో 1 నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులు ఫిర్యాదులను అందజేయవచ్చు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వెల్లడి

అనంతపురం, జూన్ 14, ప్రభాత వార్త బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా "తల్లికి వందనం" పథకాన్ని అమలు చేస్తోందని, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ప్రతి తల్లి/సంరక్షకునికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి పిల్లలు 1వ తరగతి నుండి 12వ తరగతి వరకు వారి విద్యాభ్యాసాన్ని నిరాటంకంగా కొనసాగించేందుకు ప్రోత్సహించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ నేపథ్యంలో "తల్లికి వందనం" పథకం అమలుకు సంబంధించిన సమగ్ర మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఇందుకు అనుసంధానంగా, గ్రామ/వార్డు సచివాలయాల శాఖఒక పటిష్టమైన ఆన్లైన్ ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను డాష్‌బోర్డ్‌లతో సహా పొందుపరచడం జరిగిందన్నారు. ఈ ఆన్లైన్ సేవల ద్వారా ఏవైనా అందిన అభ్యంతరాలను పారదర్శకంగా మరియు నిర్దేశిత సమయ పరిమితుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతున్నా అందరికీ ఈ పథకం వర్తింపచేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తల్లికి వందనం పథకం కింద ఇప్పటివరకు అర్హులుగా నిర్ధారింపబడిన లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 13 వేల రూపాయలు చొప్పున మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందులో ఇప్పటికే తల్లులు/విద్యార్థులు ఖాతాలకు నిర్దేశిత మొత్తం జమ అవుతున్నవన్నారు. ఒకటవ తరగతిలో చేరినటువంటి వారు మరియు గత సంవత్సరం 10వ తరగతి చదివిన వారికి వచ్చే వారంలో అర్హులుగా గుర్తింపబడినటువంటి వారికి ఇంకనూ లబ్ధి మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. "తల్లికి వందనం" పథకం కింద అనర్హులుగా ప్రకటింపబడినవారి అభ్యంతరాలు/ఫిర్యాదులను స్వీకరించడానికి సచివాలయంలో ప్రత్యేక సేవలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అర్హత కలిగి ఉండి కూడా ఏవైనా కారణముల చేత అనర్హులుగా ప్రకటింపబడినచో తగిన ఆధారాలతో సంబంధిత సచివాలయాలలోని డిజిటల్ అసిస్టెంట్/వాడు వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ సెక్రటరీని సంప్రదించి అభ్యర్థనను ఈనెల 20 తేదీ లోపు అందించాలన్నారు. అందినటువంటి ఫిర్యాదులను లేదా అభ్యర్థనలను సంబంధిత సచివాలయ సిబ్బంది క్షేత్రస్థాయిలో విచారణ చేసి వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈనెల 21వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ఫిర్యాదుల ధృవీకరణ మరియు అనుబంధ అర్హత జాబితా తయారీ చేయడం జరుగుతుందని తెలిపారు... అర్హులుగా నిర్ధారింపబడినటువంటి 1వ తరగతి మరియు జూనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థుల వివరాలను సంబంధిత సచివాలయంలో ఈనెల 30 తేదీ వరకు లబ్ధిదారులకు సమాచార నిమిత్తము సచివాలయం నోటీసు బోర్డ్ లో ఉంచుతారన్నారు. ఇందుకు సంబంధించి సంబంధిత క్షేత్ర స్థాయి సిబ్బందికి, సంక్షేమము మరియు విద్యా శాఖాధికారులకు, తెలియజేయడమేమనగా ఏర్పాటు చేసిన ఆన్లైన్ ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సచివాలయ సిబ్బందికి అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఎవరైనా ఈ పథకం కింద లబ్ధి మంజూరు విషయమై అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉంటే అవసరమయ్యే ధృవీకరణ పత్రములను వివరములతో నమోదు చేయాలన్నారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను మరియు అనుసరించవలసిన నిర్దేశిత ప్రామాణిక పద్ధతులను సక్రమముగా అనుసరించి అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ది చేకూరేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జూలై 5వ తేదీన అర్హత కలిగిన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం పంపిణీ చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విద్యార్థులు ఈనెల 20వ తేదీ వరకు సచివాలయాలలో అభ్యంతరాలు/ఫిర్యాదులను అందజేయాలని సూచించారు. విద్యార్థుల అభ్యంతరాలు/ ఫిర్యాదులను పరిశీలించి అర్హత కలిగిన విద్యార్థులకు తల్లికి వందనం పథకం కింద లబ్ధి చేకూర్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు.

అగ్నివీర్ జవాన్ మురళి దేశ ప్రజల గుండెల్లో చిరస్మరణీయం

- జిల్లా మరియు మండల కేంద్రంలో విగ్రహ ఏర్పాటుతోపాటు కల్లి తాండాను మురళి నాయక్ తాండాగా మార్చేందుకు కృషి
- వీర జవాన్ మురళి నాయక్ కుటుంబానికి రూ॥ 25 లక్షల చెక్కును అందజేసిన తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, పాలకొండ ఎమ్మెల్యే జయకృష్ణ

వీర జవాన్ తల్లిదండ్రులకు చెక్కు అందజేస్తున్న జనసేన ఎమ్మెల్యేలు

కల్లి తాండా ను సందర్శించిన జనసేన ఎమ్మెల్యేలు పార్టీ శ్రేణులు



వీర జవాన్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం.

గోరంట్ల జూన్ 14 ప్రభాత వార్త

దేశ రక్షణ పోరు లో మారుమూల గ్రామానికి చెందిన మురళి నాయక్ ఓ బాహుబలి ఇలా మారి విరోచిత పోరాటంలో బలి అయ్యాడని తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా శనివారం శ్రీ సత్యసాయిజిల్లా గోరంట్ల మండలంలోని మురళినాయక్ సొంత గ్రామమైన కల్లితాండాలో మురళి కుటుంబానికి 25 లక్షల చెక్ అందించారు. జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు వీర జవాన్ మురళి నాయక్ కుటుంబానికి తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, పాలకొండ జనసేన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ల చేతుల మీదుగా పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చిన మేరకు 25 లక్షల రూపాయల చెక్కును మురళి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఎమ్మెల్యేలతో పాటు పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, అహుడా ఛైర్మెన్ వరుణ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలగం మధుసూదన్ రెడ్డి, తిరుపతి నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి కాయగూరల లక్ష్మీపతి, బోయ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ అంకె ఈశ్వర్, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జి పత్తి చంద్రశేఖర్, కదిరి నియోజకవర్గం ఇంచార్జ్ భైరవ ప్రసాద్, బ్లూ మూన్ శంకర్, గవ్వల శ్రీనివాసులు, వాసగిరి మణికంఠ, గోరంట్ల జనసేన పార్టీ మండల అధ్యక్షులు సంతోష్ కుమార్, జిల్లా కార్యదర్శి సురేష్, గొల్ల అనిల్ యాదవ్, జిల్లా నాయకులు చిలమత్తూరి వెంకటేష్, పాగు తోట వెంకటేష్, వీర మహిళలు పెనుగొండ శ్రీదేవి, గోరంట్ల కావేరి, అనంతపురం చెందిన మహాలక్ష్మి, శరణ్య, మంజుల, శైలజ, జిల్లా కార్యదర్శి సురేష్, మండల అధ్యక్షులు సంతోష్, పెనుకోండ నియొజకవర్గ జనసేన నాయకుడు కుమార్, సమాజ సేవకులు సత్య సాయి భజన మండలి జిల్లా కన్వీనర్ విజయలక్ష్మి, వెంకట శివారెడ్డి తదితరులు పాలుపంచుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ లో భాగంగ భారత దేశం కోసం పోరాడుతు, పాక్ ముష్కరుల చేతిలో వీర మరణం పొందాడని తెలిపారు. తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, అనంతరం మీడియా తో ఎమ్మెల్యే శ్రీనివాసులు మాట్లాడుతు దేశం కోసం ప్రాణాలు ఇచ్చిన వీర జవాన్ మురళినాయక్ కుటుంబానికి డిప్యుటి సియం పవన్ కళ్యాణ్ జనసేన తరుపున 25 లక్షలు ప్రకటించారని, ఈ చెక్కును మురళి తల్లిదండ్రులకు అందించామని, ఈ కుటుంబానికి అండగా ఉంటామని, కల్లితాండాను మురళినాయక్ తాండాగ త్వరలో మారుస్తామని, ప్రతి జిల్లా కేంద్రం మరియు గోరంట్లలో మురళినాయక్ విగ్రహాన్ని పెట్టాలని వినతులు వచ్చాయని, సియం చంద్రబాబు, డిప్యుటి సియంతో కలిసి ఇ విషయం మాట్లాడుతామన్నారు, దేశం కోసం ప్రాణాలు వదిలిన వీర జవాన్ మురళికి నివాళుళు అర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ నియోజకవర్గ ఇంచార్జ్ కుమార్, గొల్ల అనిల్ వీర మహిళ కావేరి , నరేష్, రాఘవ, రమేష్, నాగేష్, తిరుపాల్, శ్రీనివాసులు, నాగేంద్ర, గోవిందప్ప, శ్రీరాములు, రామాంజి, రాజు, మెష్ శివకుమార్ , తదితరులు పాల్గొన్నారు.

అనంతలో దివ్యాంగుల రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమం గ్రాండ్ సక్సెస్

- ప్రతి ఒక్కరూ యోగాను పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి - జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్

యోగాలో పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్, తదితరులు

యోగాసనాలు వేస్తున్న దృశ్యం

కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

దివ్యాంగునికి మొమెంటో అందచేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 14 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో దివ్యాంగులతో నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అయింది. యోగాంధ్రలో భాగంగా అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శనివారం ఉదయం దివ్యాంగులతో రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి యోగాంధ్ర కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, జెడ్‌పి చైర్‌పర్సన్, జాయింట్ కలెక్టర్, తదితరుల చేత యోగ మాస్టర్ ట్రైనర్స్ యోగాసనాలు వేయించారు. దివ్యాంగులు, పింఛన్ దారులు, వృద్ధులు ఏ విధంగా యోగా చేయాలన్నది యోగా మాస్టర్ ట్రైనర్లు ఆసనాలు వేసి చూపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాను రోజు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. దివ్యాంగులు, వికలాంగులు, పింఛన్ దారులు మొత్తం 2300 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. దివ్యాంగులు ఎవరెవరు ఎలాంటి ఆసనాలు చేయగలుగుతారో వాటిపై సూచనలు ఇస్తూ అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈనెల 21న వరల్డ్ రికార్డ్‌లో భాగంగా యోగా కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచం మొత్తం మన వైపు చూసేలా శనివారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈనెల 21వ తేదీన విశాఖపట్టణంలో దాదాపు 3 లక్షల మందితో ప్రధానమంత్రి నరేంద్రమోడి చేతుల మీదుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కార్యక్రమం జరుపుకుంటున్నామన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్డీటి స్టేడియంలో దాదాపు 5 వేల మందికిపైగా పాల్గొని అదే రోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ యోగా అనేది సంస్కృతిలో భాగంగా మనందరికీ లభించిన వరమన్నారు. ఖచ్చితంగా ప్రతి ఒక్కరు వారి జీవితంలో యోగాసనాలు వేసే అలవాటుని ఏర్పాటు చేసుకోవాలని, యోగా వల్ల మన శరీరానికి ఆరోగ్యం, మనసుకు ప్రశాంతత, ఉత్తేజం, ఉల్లాసం లభిస్తాయన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న దివ్యాంగులను, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను, యోగా మాస్టర్ ట్రైనర్లను ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, జెడ్‌పి చైర్‌పర్సన్, తదితరులు శాలువా కప్పి మెమొంటోలను అందచేసి సన్మానించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌సి కార్పోరేషన్ డైరెక్టర్ కమలమ్మ, పలు కార్పోరేషన్ల డైరెక్టర్లు, డిఆర్‌ఓ ఏ.మలోల, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్, డిఎంహెచ్‌ఓ డాక్టర్ ఈబి.దేవి, ఆర్డీఓ కేశవనాయుడు, డిఆర్‌డిఏ పిడి మరియు సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, మెప్మా పిడి విశ్వజ్యోతి, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, ఐఅండ్‌పిఆర్ డిఐపిఆర్‌ఓ గురుస్వామిశెట్టి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, ఆయుష్ డాక్టర్స్ డాక్టర్ రామ్‌కుమార్, డాక్టర్ లాల్యానాయక్, యోగా గురువులు కృష్ణవేణి, ఆంజనేయులు, ఇంతియాజ్, రాజశేఖర్‌రెడ్డి, చలపతి, దివాకర్, చెన్నకేశవులు, రవికుమార్, గురురాజారావు, తహశీల్దార్ హరికుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆయా శాఖల సిబ్బంది, దివ్యాంగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ శాఖల్లో కీలక పోస్టులు ఖాళీ...!

- ఖాళీగా అనంతపురం సోషల్ వెల్ఫేర్ డీడీ పోస్టు, మూడు ఏఎస్‌డబ్ల్యూవో, రెండు ఏబీసీడబ్ల్యూవో, 50 వార్డెన్ పోస్టులు కూడా
- తెలిసినా పట్టించుకోని సంక్షేమ శాఖల రాష్ట్ర ఉన్నతాధికారులు

అనంతపురం న్యూటౌన్, జూన్ 14 ప్రభాతవార్త

సంక్షేమ శాఖల్లో డిప్యూటీ డైరెక్టర్ జిల్లా వ్యాప్తంగా పర్యవేక్షణ చేస్తూ అడ్మిస్ట్రేషన్ నిర్వర్తిస్తారు. అసిస్టెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ (ఏఎస్‌డబ్ల్యూవో, ఏబీసీడబ్ల్యూవో)లు కూడా ఆయా డివిజన్ పరిధిలోని హాస్టల్స్‌ను నిత్యం పర్యవేక్షణ చేయాల్సి వుంది. అలాంటి కీలకమైన పోస్టులతో పాటు దాదాపు 50 హాస్టల్ వార్డెన్లు పోస్టులు ఖాళీగా ఉండటం గమనార్హం.

ఉమ్మడి అనంతపురం జిల్లా సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ పోస్టు చాలా కీలకమైంది. అలాంటి కీలకమైన పోస్టు గత కొంత కాలంగా ఖాళీగానే వుంది. గతంలో రెగ్యులర్ డీడీగా పనిచేస్తున్న ప్రతాప్ సూర్యనారాయణరెడ్డి మూడు నెలల క్రితమే నెల్లూరు పోర్టు ఈడీగా డిప్యూటేషన్‌పై బదిలీ అయ్యారు. అప్పుడు గుత్తి ఏఎస్‌డబ్ల్యూవోగా పనిచేస్తున్న రాధికకు డీడీ (ఎఫ్ఏసీ) బాధ్యతలు అప్పగించారు. ఆ అధికారిణికి కూడా డీఎస్‌డబ్ల్యూవోగా పదోన్నతి కల్పించి అన్నమయ్య జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ నెల మొదటి వారంలో రిలీవ్ అయ్యారు. దీంతో డీడీ (ఎఫ్ఏసీ) బాధ్యతలను డీటీడబ్ల్యూవో రామాంజినేయులుకు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అంతే కాకుండా ప్రస్తుతం గుత్తి ఏఎస్‌డబ్ల్యూవో పోస్టు ఖాళీగా వుంది. తాజా జరిగిన బదిలీల్లో ఉరవకొండ ఏఎస్‌డబ్ల్యూవోగా పనిచేస్తున్న రామ్మోహన్ కళ్యాణదుర్గం డివిజన్‌కు బదిలీ అయ్యారు. దీంతో ఉరవకొండ ఏఎస్‌డబ్ల్యూవో పోస్టు కూడా ఖాళీగా వుంది. పుట్టపర్తి ఏఎస్‌డబ్ల్యూవోగా పనిచేస్తున్న శ్రీరాములు గత నెల పదవీ విరమణ పొందడంతో కదిరి ఏఎస్‌డబ్ల్యూవో రెడ్డి బాలాజీకి అదనపు బాధ్యతలు అప్పగించారు. అలాగే దాదాపు ఐదు ఎస్సీ హాస్టల్ వార్డెన్ పోస్టులు కూడా కొన్ని సంవత్సరాలుగా ఖాళీగా ఉన్నాయి. అంతే కాకుండా బీసీ వెల్ఫేర్‌లో నూతనంగా ఏర్పడిన ఉరవకొండ ఏబీసీడబ్ల్యూవో పోస్టు ఖాళీగా ఉండటంతో అదనపు బాధ్యతలు కళ్యాణదుర్గం ఏబీసీడబ్ల్యూవో గంగాద్రికి అప్పగించారు. అలాగే హిందూపురం ఏబీసీడబ్ల్యూవోగా పనిచేస్తున్న సుబ్బరాయుడు గత నెల పదవీ విరమణ పొందడంతో అదనపు బాధ్యతలు పెనుకొండ ఏబీసీడబ్ల్యూవో గంగాధర్‌కు అప్పగించారు. దీనికి తోడుగా దాదాపు 44కి పైగా బీసీ హాస్టల్ వార్డెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వార్డెన్ పోస్టుల గత కొంత కాలంగా ఖాళీగా ఉంటున్నాయి. ఈ ఖాళీ పోస్టులను భర్తీ చేస్తామని ఆ శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. కానీ ఇప్పటి వరకు భర్తీ చేయకపోవడంతో బీసీ వెల్ఫేర్‌లో చాలా మంది వార్డెన్లు ఒక్కొక్కరు రెండు హాస్టల్ బాధ్యతలు నిర్వర్తిస్తూ తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నారు. అంతే కాకుండా పదుల సంఖ్యలో హాస్టల్స్ వర్కర్ పోస్టులు కూడా ఖాళీ ఉన్నాయి. అందులోనూ కొందరు వర్కర్లు జిల్లా ఉన్నతాధికారుల బంగ్లాలో పనిచేయడానికి పంపించారు. దీంతో ఉన్న ఒకరు, ఇద్దరుతో ఏవిధంగా వంట చేయించుకోవాలో తెలియక వార్డెన్లు తలపీకుంటున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఇన్ని సమస్యలు ఉంటే. ఏ విధంగా విద్యా సంవత్సరాన్ని ముందుకు తీసుకెళ్తారో ఉన్నతాధికారులకే తెలియాలి. కనీసం ఇప్పటికైనా ఆయా సంక్షేమశాల రాష్ట్ర ఉన్నతాధికారులు స్పందించి కీలకపోస్టులతో పాటు వార్డెన్, వర్కర్, అటెండర్ పోస్టులను త్వరగా భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. దీనిపై రాష్ట్ర ఉన్నతాధికారులు స్పందిస్తారా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

దేశంలో తొలిసారిగా మహిళా సంఘాల సభ్యులకు ర్యాపిడో ఈ-బైక్‌లు

-మెప్మా ఆధ్వర్యంలో బైక్‌లను అందచేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

ర్యాపిడో ఈ-బైక్‌లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి, జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, ర్యాపిడో ఈ-బైక్‌ను అందచేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 14 ప్రభాతవార్త

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మహిళలు స్వయం ఉపాధి సాధించే విధంగా ప్రభుత్వం ర్యాపిడో ఈ-బైక్‌లు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించింది. మహిళా సంఘాల సభ్యులకు మెప్మా ఆధ్వర్యంలో శనివారం అనంతపురం నగరంలో పోలీస్ పరేడ్ మైదానంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ రాపిడో ఈ-బైక్ లు పంపిణీని ప్రారంభించారు. అనంతపురం నగరానికి మొత్తం 250 రాపిడో ఈ-బైక్‌లు మంజూరు కాగా ఇందులో మొదటి విడతగా 20 బైక్‌లను మహిళా సంఘాల సభ్యులకు ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ మహిళల స్వయం ఉపాధి సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఇందులో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో దేశంలోనే తొలిసారిగా ర్యాపిడో ఈ-బైక్‌లను అందజేసినట్లు తెలిపారు. ఒక్కో బైక్ ఖరీదు 1.23 లక్షలు కాగా డౌన్ పేమెంట్ కింద 18 వేలు చెల్లించాల్సి వుంటుందన్నారు. నెలకు 15 వేల నుండి 18 వేల వరకు ఉపాధి పొందే విధంగా దీనిని రూపొందించారన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు వున్నా అందరికీ 15 వేలు రూపాయలు ఆర్థిక సాయం చేసిందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, మంత్రి నారా లోకేష్‌కు అర్బన్ నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం నగరాల్లో మహిళా రైడర్ల సేవల్ని ప్రారంభించాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఇందులో భాగంగా రాపిడో సంస్థతో ఒప్పందం చేసుకుందన్నారు. స్వయం సహాయక సంఘంలోని సభ్యులకు ఈ ర్యాపిడో ఈ-బైక్ లు అందజేస్తుందన్నారు. స్వయం సహాయక సంఘ సభ్యులు వారి కుటుంబ సభ్యుల స్థిరమైన జీవనోపాధిని ప్రోత్సహించడానికి స్వయం సహాయక సంఘ సభ్యులకు సాధికారత కల్పించడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుం దన్నారు. బ్యాంక్ నుండి రుణాలు మంజూరు చేస్తుందన్నారు. కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే నెలవారి ఈఎంఐలు వుంటాయన్నారు. మూడు నెలల కాలానికి నెలకి వేయి రూపాయిల ప్రకారం రాపిడో ప్లాట్ ఫామ్ ఛార్జీలను మాఫీ చేస్తారన్నారు. ఇందులోఎలక్ట్రిక్ ద్విచక్ర చక్రాల వాహనల వలన నామమాత్రపు నిర్వహణ ఛార్జీలు, ఇంధన ఖర్చు ఉండదని, అలాగే పర్యావరణానికి అనుకూలంగా వుంటుందన్నారు. దీనిని స్వయం సహాయక సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం నగరపాలక సంస్థ కమీషనర్ బాలస్వామి, మెప్మా పిడి విశ్వజ్యోతి, డిఆర్‌డిఏ పిడి శైలజ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసిన తెలంగాణ మంత్రి సీతక్క

- ఆప్యాయంగా పలకరింపులు, పలు అంశాలపై చర్చలు

మంత్రి సీతక్కతో ఆప్యాయంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం, జూన్ 14 ప్రభాతవార్త బ్యూరో

టిడిపి నేత, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను తెలంగాణకు చెందిన పంచాయతీ రాజ్, స్త్రీ సంక్షేమశాఖ మంత్రి దన్సారి అనసూయ (సీతక్క) శనివారం కలిశారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే సునీత నివాసానికి మంత్రి వెళ్లారు.

ఈ సందర్భంగా మంత్రి ఎమ్మెల్యే సునీతతో పాటు ఆమె కుటుంబ సభ్యులు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి సీతక్క ఎమ్మెల్యే సునీత ఎంతో ఆప్యాయంగా ఒకరినొకరు పలుకరించుకున్నారు. ఆ తర్వాత పలు అంశాల గురించి చర్చించుకున్నారు. గతంలో తెలుగుదేశం పార్టీలో ఉన్న సమయంలో జరిగిన పలు అంశాల గురించి గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం తెలంగాణ, ఏపీ రాజకీయాల గురించి కూడా మాట్లాడుకున్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖగా గతంలో ఎమ్మెల్యే సునీత పని చేసిన నేపథ్యంలో అప్పటి పరిస్థితులు, ప్రజలకందించిన సేవలను తలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ..జీవితంలో పేద వర్గాల కోసం పని చేయడంలో సీతక్కకు మించి ఎవర్నీ చూడలేదన్నారు. ఆమె కష్టమే ఇంత స్థాయికి తీసుకొచ్చిందని అన్నారు. తమ మధ్య అప్పటి నుంచి బలమైన స్నేహం ఉందని ఎమ్మెల్యే సునీత అన్నారు.

నిబంధనల పేరుతో తల్లికి వందనం పథకం కోత వద్దు

డి. హిరేహాళ్, జూన్ 14, ప్రభాతవార్త

మాట్లాడుతున్న సిపిఎం నాయకుడు లోకేష్

నిబంధనల పేరుతో తల్లికి వందనం పథకంలో కోత విధించడం సరైనది కాదని హామీ ఇచ్చిన ప్రకారం కూటమి ప్రభుత్వం విద్యార్థులందరికీ పథకం నిధులు మంజూరు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి లోకేష్ డిమాండ్ చేశారు. శనివారం డి. హిరేహాళ్ మండల కేంద్రంలో సిపిఎం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ఎన్నికల్లో వాగ్దానం చేసినట్లుగా నిబంధనలు సడలించి తల్లికి వందనం నగదును అర్హులైన విద్యార్థులందరికీ తల్లుల ఖాతాల్లో జమ చేయాలని ఆయన పేర్కొన్నారు. అడ్డగోలు నిబంధనలతో దాదాపు 9 లక్షల కుటుంబాలకు అన్యాయం జరిగే అవకాశం ఉందని, ఆదాయ పరిమితిని సడలించి గ్రామీణ ప్రాంతాల్లో రూ. 2.5 లక్షలు, పట్టణాల్లో రూ.3 లక్షల లోపు ఆదాయం ఉన్న కుటుంబాలన్నింటినీ తల్లికి వందనం వర్తింపజేయాలన్నారు. ఆదాయంతో నిమిత్తం లేకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే వారందరికీ వేయాలని సిపిఎం పార్టీ తరపున తాము డిమాండ్ చేస్తున్నామని, ఈ విద్యా సంవత్సరం ఒకటో తరగతి, ఇంటర్‌లో అడ్మిషన్లు అయిన వెంటనే వారికి కూడా నగదు చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. తల్లికి వందనం పథకం ను వర్కర్లు, వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల పిల్లలకు కూడా ఈ పథకాన్ని వర్తింపచేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం విధించిన షరతులను నాడు విమర్శించిన కూటమి నేతలు నేడు అంతకుమించిన షరతులు విధించి లబ్దిదారులతోపాటు నగదును కూడా తగ్గించడం సరికాదని, రూ.15,000 లు నేరుగా తల్లులకు చెల్లిస్తామని, ఇప్పుడు రూ.2,000లు తగ్గించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కుటుంబం లో ఎంతమంది పిల్లలున్నా ఇస్తామని చెప్పి, ఫీజు రీఎంబర్స్‌మెంట్ పొందుతున్న కుటుంబంలోని విద్యార్థులకు ఈ పథకం అమలు కాకుండా మినహాయించడం హామీ ఉల్లంఘనే అవుతుందన్నారు. ఇంత వరకు ఫీజురియంబర్స్‌మెంట్ ఎవరికీ ఇవ్వకుండానే ఆ పేరుతో తల్లికి వందనంపై కోత విధించడం అన్యాయమని విమర్శించారు. విద్యాహక్కు చట్టం కింద ప్రైవేట్ స్కూళ్లలో చదువుతున్న వారి తల్లులకు కాకుండా నేరుగా స్కూళ్ల మేనేజ్‌మెంట్‌ల ఖాతాలకు చెల్లించడం ప్రభుత్వ విద్యను దెబ్బతీయడమేనని, గ్రామ వార్డు సచివాలయాలలో వచ్చే ఫిర్యాదులను సత్వరం పరిష్కరించి అర్హులందరికీ తల్లికి వందనం పథకం అమలు చేయాలని ఆయన సిపిఎం పార్టీ తరపున కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.

రెడ్ క్రాస్ అవార్డు గ్రహీత లయన్ కంబాల తిమ్మారెడ్డి

కళ్యాణదుర్గం రూరల్ జూన్ 14 ప్రభాతవార్త

రెడ్ క్రాస్ అవార్డు అందుకుంటున్న కంబాల తిమ్మారెడ్డి

ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శనివారం రోజున అనంతపురం నగరంలోని ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కేంద్రంలో రక్తదాన సేవలు అందించిన వారికి అనంతపురం జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ కాపు భారతి ఆధ్వర్యంలో ఉత్తమ రక్తదాతలకు మరియు రక్తదాన సేవలందించిన సామాజిక సేవకులకు జిల్లాస్థాయి అవార్డులను ప్రధాన ఉత్సవం చేయడం జరిగింది. కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన దుర్గం రక్తదాతలు ఫౌండర్ మరియు అధ్యక్షులు అయినటువంటి లయన్:కంబాల తిమ్మారెడ్డి కి అనంతపురం రెవిన్యూ డివిజనల్ అధికారి గుత్తా కేశవ నాయుడు చేతుల మీదుగా అవార్డును ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక రాష్ట్రంలో కూడా విస్తృతంగా రక్త దానాలు చేస్తున్న కంబాల తిమ్మారెడ్డి సేవల గురించి కొనియాడారు. నేటి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మణ,ప్రసాద్ జిల్లా రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులుసుందర రాజు, అసిస్టెంట్ కమీషనర్ అనంతపురం వెంకన్న, ఏజీఎం పవర్ గ్రిడ్ కార్పొరేషన్ మోహన్ కృష్ణ,జిల్లా రెడ్ క్రాస్ సెక్రెటరీ అనంతపురం ఆలంబన జనార్దన్,జిల్లా రెడ్ క్రాస్ కార్యవర్గ సభ్యులు జిల్లా నలుమూలల నుండి వచ్చిన రక్తదాతలు మరియు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది మరియు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

" దోమల నివారణకు చర్యలు.. వైద్యాధికారి"

డి.హిరేహాళ్, జూన్ 14, (ప్రభాతవార్త)

వసతి గృహాల్లో మిలాతిన్ స్ప్రే చేస్తున్న దృశ్యం

జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ వి ఐఏఎస్ వారి ఆదేశాల మేరకు వసతి గృహాల్లో దోమలు వ్యాప్తి చెందకుండా నివారణకు చర్యలు చేపట్టడం జరిగిందని వైద్యాధికారి శ్రవణ్ కుమార్ తెలిపారు. శనివారం డి. హిరేహాళ్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, కేజీబీవీ, బిసి బాలుర వసతి గృహాల్లో దోములు వ్యాప్తి చెందకుండా నివారణకు మిలాతిన్ స్ప్రే చేయించినట్లు వైద్యాధికారి చెప్పారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు వసతి గృహాల్లో లేనందున తిరిగి పాఠశాలలను ప్రారంభించడంతో దోములు వ్యాప్తి చెంది ఉంటాయని దోమల వల్ల విద్యార్థులు ఎలాంటి అనారోగ్యాల బారిన పడకుండా చర్యలు చేపట్టినట్లు వైద్యాధికారి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు శివకుమార్, మధుబాబు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అఖిల భారతీయ బ్రాహ్మణ మహా సంఘం అధ్యక్షులుగా వంశీకృష్ణ

కనేకల్లు , జూన్ 14 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా అఖిలభారత బ్రాహ్మణ మహా సంఘం కార్యవర్గము ఎన్నుకున్నట్లు అధ్యక్షులు వంశీకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా నూతన అధ్యక్షులు వంశీకృష్ణ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులుగా డబ్ల్యూ వంశీకృష్ణ, ఉపాధ్యక్షులుగా వి.రాఘవేంద్ర జనరల్ సెక్రటరీగా కరణం శైలజ, ట్రెజరర్ గా వి.హరినాథ్ నియమించినట్లు తెలిపారు. రాష్ట్ర సెలక్షన్ కమిటీ ఆదేశాలు మేరకు నియామక కార్డులను పి అనంత కుమారి అఖిల భారతీయ బ్రాహ్మణ మహా సంఘం రాష్ట్ర స్పోక్స్ పర్సన్ మరియు రాణువ నరేష్ కుమార్ ఏబిబిఎం రాష్ట్ర ఈడి సెల్‌అండ్ స్కిల్ డెవలప్మెంట్ డైరెక్టర్. ఈ అవకాశం ఇచ్చినందుకు ఏబిబిఎం రాష్ట్ర అధ్యక్షులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మకి రాష్ట్ర సెలక్షన్ కమిటీకి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. రాష్ట్ర సభ్యులు జిల్లా కమిటీలో స్థానం కల్పించినందుకు వారు మాపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను మాపై పెట్టినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా శక్తి వంచన లేకుండా అఖిల భారతీయ బ్రాహ్మణ మహా సంఘం నకు శాయశక్తుల కృషి చేస్తామన్నారు.

డ్రోన్ల సహాయంతో నేరాలు అదుపు

డి. హిరేహాళ్, జూన్ 14, (ప్రభాతవార్త)

డి. హిరేహాళ్‌లో డ్రోన్‌తో నిఘా ఉంచిన పోలీసులు

డ్రోన్ సహాయంతో అసాంఘిక కార్యకలాపాలు, నేరాలు అదుపుకు వీలుగా ఉంటుందని ఎస్ ఐ గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలో డ్రోన్ ను ఉపయోగించి అసాంఘిక కార్యకలాపాలు, నేరాలను గుర్తించేందుకు ట్రయల్ నిర్వహించినట్లు ఎస్ ఐ తెలిపారు. పోలీసులు ఉపయోగించిన డ్రోన్ మండల కేంద్రంలోని శివారు ప్రాంతాలు, నిర్మానుష్య ప్రదేశాల్లోని పలు ప్రాంతాల్లో ఫోటోలను తీయడం జరిగిందని డ్రోన్ ఉపయోగించడం వల్ల ఫలితాలు ఉంటాయని ఆయన చెప్పారు. పేకాట, బహిరంగ ప్రదేశాలలో మద్యం, గంజాయి సేవించడం లాంటి పలు నేరాలను డ్రోన్ సహాయంతో తక్షణం అదుపు చేసేందుకు సులువుగా ఉంటుందని ఎస్ఐ తెలిపారు. డ్రోన్ పరిశీలనతో పోలీసులు గ్రామ శివారుల్లో గట్టి నిఘా ఉంచారని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారితో పాటు మహిళలు, బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే (ఈవ్ టీజింగ్ కు పాల్పడే) ఆకతాయిలు లాంటి వారు నేరాలకు పాల్పడకుండా సమీపంలోని తోటలు, బహిరంగ ప్రదేశాలను పరిశీలించడం జరుగుతోందని ఎస్సై చెప్పారు.

ముస్లిం కబరస్తాన్ ప్రహరీ నిర్మించండి

- ఎమ్మెల్యే కాలువకు వినతి

కణేకల్లు , జూన్ 14 ప్రభాతవార్త

పట్టణంలో అత్యధికంగా ముస్లిం జనాభా ఉంది. తగిన రీతిలో మైనార్టీలకు కబరస్తాన్ (స్మశాన వాటిక) పూర్వకాలం క్రితమే ఏర్పాటైంది. ఇందులోనే పవిత్రంగా భావించే తమ పూర్వీకుల, పెద్దల ఘోరీలు సమాధులు నెలకొల్పిన నేపథ్యంలో ప్రహరీ లేక వివిధ జాతుల జంతువుల స్వైరవిహారం, బయట వ్యక్తుల సంచారంతో అపరిశుభ్రత రాజ్యమేలుతోంది. దాంతో తమ కబరస్తాన్ సంరక్షణకు ప్రభుత్వ నిధులు కేటాయింపు కు చర్యలు తీసుకోని పూర్తి స్థాయిలో ప్రహరీ నిర్మాణంకు శ్రీకారం చుట్టాలని కణేకల్లు ముస్లిం కబరస్తాన్ అభివృద్ధి కమిటీ శనివారం రాయదుర్గం నియోజక వర్గ శాసన సభ్యులు,ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులుకు స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం రూపంలో విజ్ఞప్తి చేశారు. దీనిపై ఆయన స్పందించి ప్రహరీ నిర్మాణంకు కృషి చేస్తానని భరోసా ఇవ్వడం పట్ల ఆకమిటీ హర్షం వ్యక్తంచేశారు .ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ సలహాదారు షేక్ గౌస్, అధ్యక్షులు ఎస్. బషీర్,ఉపాధ్యక్షులు మొబైల్ బాషా,కార్యదర్శి బీఏడీ. జావిద్,సహాయ కార్యదర్శులు సీపీఐ గౌస్ పీర్, షాకీర్,సభ్యులు షాహన్ వాజ్ తదితరులు పాల్గొన్నారు.

విభేదాలకు తావు లేదు

- ఐక్యతతో ముందుకెళదాం - టిడిపి కన్వీనర్ ఎగవింటి శ్రీనివాసులు

చిలమత్తూరు, జూన్ 14 ప్రభాతవార్త

కార్యక్రమంలో మాట్లాడుతున్న టిడిపి కన్వీనర్ ఎగవింటి శ్రీనివాసులు

తెలుగుదేశం పార్టీలో విభేదాలకు తావు లేదని, ఐక్యతతో ప్రతి ఒక్కరు ముందుకెళుతూ పార్టీని బలోపేతం చేద్దామని, ప్రజా సాధికారతే లక్ష్యంగా పనిచేద్దామని మండల టిడిపి కన్వీనర్ ఎగవింటి శ్రీనివాసులు తెలిపారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు మండలంలో పంచాయితీల వారిగా ప్రజాశ్రేయస్సు, ప్రజా సమస్యల సాధికారతకై పంచాయితీల్లో సంస్తాగత కమిటి ఏర్పాటు ప్రారంభించారు. ఇందులో భాగంగా శనివారం టేకులోడు పంచాయితీలో సంస్తాగత కమిటి ఎన్నిక కన్వీనర్ ఎగవింటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తల సమక్షంలో సమిష్టినిర్ణయం మేరకు ఎన్నుకోవడంజరిగింది. గత ప్రభుత్వాల్లో ఆయా పార్టీల ముఖ్య నాయకులు ఏకగ్రీవ నిర్ణయాలతో కమిటీల ఏర్పాటు జరిగేవి. కాని నూతనంగా మండలాధ్యక్షునిగా ఎన్నికైన శ్రీనివాసులు టేకులోడులోని అందరి నాయకులు, కార్యకర్తలను కలిపి సమిష్టి నిర్ణయంతో ఎంపిక ప్రక్రియ ఆచరణకు రావడంతో పార్టీలో కన్వీనర్ మొదటి అడుగు మార్క్ కనబడడంతో పార్టీ కోసం యువత హుషారుగా తిరగడం కనబడుతోంది. ఈ కార్యక్రమంలో సర్పంచు సరోజమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు భయపరెడ్డి, ఓబులప్ప, ఎల్.రంగారెడ్డి, కె.నాగప్ప, నరసింహప్ప, మాజీ ఎంపిటిసి రామాంజి, విజయ్, అశోక్, మదన్‌మోహన్‌రెడ్డి. సుబ్రమణ్యం, అంజనప్ప, ఆదినారాయణ, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ ఎరితాత శేష తలంపు అలంకారంలో ఉన్న దృశ్యం

అవధూత శ్రీశ్రీశ్రీ ఎరితాత ఆరాధనోత్సవాలు

బెలుగుప్ప, జూన్ 14 ప్రభాతవార్త

మండల కేంద్రంలో అవధూత శ్రీశ్రీశ్రీ ఎరితాత ఆరాధనోత్సవాల్లో భాగంగా శనివారం ఎరితాతకు అభిషేకాలు, బిల్వ అర్చన, పల్లకి సేవ, సాయంత్రం స్వామివారి శేష తలంప అలంకారంలో పవిత్ర దర్శనం, అర్చనలు, వచ్చిన భక్తులందరికీ 1988-89 సంవత్సరంలో పూర్వ విద్యార్థులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి 10 గంటలకు ఎరితాత రథోత్సవం పుర వీధుల గుండా ఊరేగిస్తూ 11 గంటలకు రథోత్సవ తేర్‌ను ఇగ్గుతారు. అధిక సంఖ్యలో దేవున్ని భక్తులు తన భక్తి శ్రద్ధలతో మొక్కలు తీర్చుకున్నారు. వచ్చిన వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. నేడు(ఆదివారం) ఉట్ల ఉరుసును ఏర్పాటు చేస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ఉపాధి కూలీలకు కరువు డబ్బులు పడటంతో హర్షం

బెలుగుప్ప, జూన్ 14 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలోని ఆవులన్న గ్రామంలో ఉపాధి కూలీలు ఒకరోజుకి రూ.307 రావడం వల్ల ఉపాధి కూలీలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చిత్రటాలకు పాలాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలు మాట్లాడుతూ.. వారానికి 1849 రావడం ఆశ్చర్యంగా ఉందని, ఈ ప్రభుత్వ పథకాలు తల్లికి వందనం కూడా జమా కావడం ఎంతో సంతోషంగా ఉందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఇది విద్యార్థులకు, పుస్తకాలకు, ఇతర సామాగ్రికి ఉపయోగపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు రామ్మోహన్ చౌదరి, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలు పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

తల్లికి వందనంపై లబ్ధిదారుల ఆనందం

సీఎం, డీసీఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

హిందూపురం టౌన్ జూన్ 14 ప్రభాతవార్త

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు.

సూపర్ సిక్స్ పథకాలలో ప్రధానమైనటువంటి పథకం తల్లికి వందనం అమలు చేయడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్ అన్నారు. తల్లికి వందనం నిధులు విడుదల చేయడంతో శనివారం హిందూపురం పట్టణంలోని ఎన్టీఆర్ కూడలి వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం వర్తింపు చేస్తూ నిధులు విడుదల చేయడం హర్షించదగ్గ విషయమని ముఖ్యమంత్రి మాట ఇస్తే తప్పే ప్రసక్తే ఉండదని అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధితో పాటు సంక్షేమం అమలు జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అమ్మఒడి పేరిట ఇంట్లో ఒకరికి మాత్రమే ఈ పథకాన్ని అమలు చేస్తే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం అందించారని పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బెలుగుప్ప పంచాయితీ కార్యాలయంలో యోగాసనాలు

బెలుగుప్ప, జూన్ 14 ప్రభాతవార్త

మండల కేంద్రంలో పంచాయితీ కార్యాలయంలో టిడిపి మండల నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగస్తులు యోగా చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ.. యోగాను ప్రతి ఒక్కరూ రోజువారి కార్యక్రమాల్లో భాగంగా చేసుకుంటే జీవితాంతం ఆరోగ్యంగా ఉంటారన్నారు. యోగాలో ముఖ్య ఆసనాలతోపాటు ప్రాణాయమం చేయడం వల్ల దీర్ఘకాలిక రోగాల నుంచి సైతం ఉపశమనం లభిస్తుందన్నారు. యోగాసనాల వల్ల శారీరక బలం చేకూరి ఆక్సీజన్ స్థాయిలు మెరుగుపడతాయని, రోగ నిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. యోగాజీవితంలో ఒత్తిడిల నుంచి ఉపశమనం కలిగించి సంపూర్ణ ఆరోగ్యవంతులను చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శివరింజిని, తెలుగుదేశం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రాకారోత్సవం

హిందూపురం జూన్ 14 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ పేట వెంకటరమణ స్వామి ఆలయంలో శనివారం ప్రాకారోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత స్వామివారికి వివిధ అభిషేకాలు నిర్వహించిన అనంతరం ప్రత్యేక పుష్పాలతో అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఘనంగా శ్రీ సత్యసాయి గ్రామోత్సవం

గ్రామోత్సవంలో పాల్గొన్న భక్తులు

పుట్టపర్తి టౌన్, జూన్ 14, ప్రభాతవార్త

సత్య సాయి శత జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని సత్యసాయి సహస్ర గ్రామ సేవ మహా యజ్ఞం కార్యక్రమంలో భాగంగా పాదుక గ్రామోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లాలో 360 గ్రామాల్లో పాదుక గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు సేవా సంస్థల ప్రతిదులు పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక హనుమాన్ సర్కిల్ దగ్గర సేవా సంస్థల రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణరావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. నవంబర్ 23 వరకు జిల్లాలోని గ్రామాల్లో సాయి పాదుక దర్శనం నగర సంకీర్తన, నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సత్యనారాయణమూర్తి, సాయి భక్తులు పాల్గొన్నారు.

విద్యకు చంద్ర కాంతలు తోడు

గోరంట్లలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

గోరంట్ల, జూన్ 14 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులకు ఎంతమంది చదువుతున్న వారందరికీ తల్లికి వందనం నగదు జమ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం డబ్బులు జమ చేయడంతోవిద్యార్థులు తల్లిదండ్రులు ఆనంద వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు, ఈ సందర్భంగా శివాలయం కాలనీలో ఒక ఇంటిలో ముగ్గురు నలుగురు పిల్లలకు తల్లికి వందనం డబ్బులు జమ కావడంతో సంతోషం వ్యక్తం చేశారు , అలాగే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ,ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,విద్య శాఖా మంత్రి నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు నిమ్మల కిష్ట,డీలర్ త్యాగరాజు,చంద్ర తో పాటు టిడిపి మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, ఉత్తమ రెడ్డి, నరేష్ కుమార్, నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచ్ నిడిమామిడి, మైనార్టీ నాయకులు షేక్ అజ్మతుల్లా, శ్రీనివాసులు, మహేంద్ర, వెంకటేష్, శ్రీకాంత్, నరసింహులు, సోమశేఖర్,హరి,అమానుల్లా, రఫీక్ తో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు, విద్యార్థులు , తల్లిదండ్రులుపాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం.

పెన్నహోబిళంలో కన్నుల పండువగా శ్రీవారి ప్రాకారోత్సవం

-స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించిన భక్తులు

ఉరవకొండ, జూన్ 14 ప్రభాతవార్త

లక్ష్మినరసింహస్వామి పల్లకీ ఉత్సవం దృశ్యం

పండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం జేష్ఠ మాసం శుద్ధ తదియ శనివారం సాయంత్రం లక్ష్మినరసింహుని ప్రాకారోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీర్చి ప్రధానాలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మనోరంజకంగా ఎస్ ఎస్ డ్యాన్స్ అధ్వర్యంలో సమ్మర్ క్యాంప్

అమరాపురం జూన్ 14 ప్రభాతవార్త

డాన్స్ ప్రోగ్రాం నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని ఎస్ ఎస్ డ్యాన్స్ స్టూడియో నిర్వహకుడు సునామిశివ అధ్వర్యం లోశనివారం సమ్మర్ క్యాంప్ మెగా డ్యాన్స్ శిభిరంను అమరాపురం పంచాయతీ కార్యాలయం వద్ద మనోరంజకంగా ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అమలాపురం ఎస్ఐ ఇషాక్ బాషా మాజీ జడ్పీటీసీ నరసింహమూర్తి, టిడిపి మండల కన్వీనర్ గణేష్ ,సీనియర్ నాయకులు కె ఎన్ ఎమ్ శివకుమార్ యాదవ్, మారుతిప్రసాద్,నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్ నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి నవీన్ ,సురేష్ యాదవ్, చెన్నప్ప, డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, మంజు యాదవ్, వీర మంజునాథ్, ఎంపిటిసి నగేష్, నిరంజన్, ధనుంజయ, ఫ్ర్ష్ హార్డ్వేర్ యజమాని శ్రావణ్ పాటిల్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరైనారు విచ్చేసిన ప్రముఖులకు నిర్వాహకులు సునామి శివ ,యాంకర్ రమేష్ నీలాల్, అఖిల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. విచ్చేసిన ప్రముఖులు మాట్లాడుతూ మారుమూల అమలాపురం ప్రాంతంలో ఇలాంటి సాంస్కృతి కార్యక్రమాలను ఎస్ఎస్ డాన్స్ స్టూడియో వారు నిర్వహించడం సునామి శివ చేపట్టే నృత్య ప్రదర్శనలు ప్రజలకు ఎంతో ఆకట్టుకుంటున్నాయని చిన్నారులు చెడు అలవాట్లకు వేసవి సెలవుల్లో దూరంగా ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు చేపట్టడం హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని వీక్షించారు. ప్రముఖుల చేతుల మీదుగా నృత్య ప్రదర్శన విశిష్టంగా చేసిన చిన్నారులకు ఫీల్డ్ తో పాటు బహుమతులను అందజేశారు

తలారి రంగయ్య పాదయాత్రకు మెట్టుసంఘీభావం

రాయదుర్గం జూన్ 14 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య చేపట్టిన ఆర్డీటీ పరిరక్షణ పాదయాత్ర శనివారం నూతిమడుగు,నుంచి ప్రారంభమైన. పాదయాత్ర కు రాయదుర్గం నియోజకవర్గం నుండి మెట్టు ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు తరలివచ్చి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్డీటీ ఇక్కడి పేదల జీవితాలతో ముడిపడి ఉన్న సంస్థ అని తెలిపారు. తలారి రంగయ్య చేస్తున్న పాదయాత్ర రాజకీయ లబ్ధి కోసం కాదని స్పష్టం చేశారు. ఆర్డీటీ సంస్థ ఇబ్బందుల్లో ఉంటే అధికార పార్టీ ప్రజాప్రతినిధులు మాటలకే పరిమితం అవుతున్నారని దుయ్యబట్టారు. వైసీపీ హయాం నుంచే ఆర్డీటీకి ఇబ్బందులు ప్రారంభం అయ్యారని తమపై విమర్శలు చేయడంపై మెట్టు గోవిందరెడ్డి ధీటుగా బదులిచ్చారు. వైసీపీ హయాంలో ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ విషయంలో ఎన్నడూ ఇబ్బంది కలగలేదని గుర్తు చేశారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే సమస్య కఠినమైందన్నారు. 55 ఏళ్లుగా వెనుకబడిన అనంతపురం జిల్లాలో rdt సేవలు మరువలేనివన్నారు. నిస్వార్థంగా సేవలు అందిస్తున

తల్లికి వందనం పథకం ఒక చారిత్రత్మకం

- టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పరశురామ్

అనంతపురం న్యూటౌన్, జూన్ 14 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో అర్హత ఉన్న ప్రతి విద్యార్థికి తల్లికివందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది ఉంటే అంత మంది విద్యార్థులకు రూ.15 వేలు రూపాయలు విద్యార్థి తల్లి అకౌంట్‌లో డబ్బులు జమ చేస్తామని చెప్పిన విధంగా డబ్బులు జమ చేయడం ఒక చారిత్రత్మకం అని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పరశురామ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, విద్యా శాఖ మంత్రి నారాలోకేశ్‌కు పాలభిషేకంతో హర్షం వ్యక్తం చేయడం జరుగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది ఉంటే అందరికి తల్లికివందనం ఇవ్వడం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులు తరుపున కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

19న హైదరాబాదుకు తరలిరండి

మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు ఎస్.జానకిరామ్, మహిళ అధ్యక్షురాలు వి.జయలక్ష్మి

అనంతపురం న్యూటౌన్, జూన్ 14 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలో శనివారం వికలాంగుల హక్కుల పోరాటం సమితి జిల్లా సమీక్ష సమావేశం జిల్లా అధ్యక్షుడు ఎస్.జానకిరామ్, మహిళ అధ్యక్షురాలు వి జయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఓ.పెద్దన్నలు పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జూన్ 19వ తేదీన పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగకి రెండుతెలుగు రాష్ట్రాలు కలిపి సన్మాన సభ హైదరాబాదులో నిర్వహించడం జరుగుతోందని కావున తెలుగు రాష్ట్రాల్లో ఉన్న దివ్యాంగ సోదరులు సన్మాన సభకు విహెచ్పిఎస్ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘల నాయకులు కార్యకర్తలు సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఓ. పెద్దన్నలతో పాటు సి.విజయభాస్కర్ రెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షుడు పి పద్మావతి ఎస్ హుస్సేన్ బి, బి.శోభా నాగభూషణం, వీహెచ్పీఎస్ కళామండలి అధ్యక్షులు పుల్లన్న, మారుతి ఉజ్జినప్ప చంద్ర వరలక్ష్మి పాల్గొన్నారు.

రక్తదానానికి ముందుకు రండి

రక్తదాతల శిబిరాల నిర్వాహకులను అభినందిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జూన్ 14 ప్రభాతవార్త

ఆపద సమయంలో ఉన్న వారికి రక్తం అందించి ప్రాణాలు కాపాడాలని ప్రజలకు ఆర్.డి.ఓ కేశవులు నాయుడు పిలుపునిచ్చారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శనివారం అనంతపురంలోని రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయంలో రక్తదాతల శిబిరాల నిర్వాహకులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్.డి.ఓ మాట్లాడుతూ మహిళలకు ప్రసవ సమయంలో రక్తం అందక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులుంటాయని, అలాంటి సమయంలో రక్తం అందించి తల్లి, బిడ్డ ప్రాణాలను కాపాడవచ్చన్నారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ సంస్థకు తమ వంతుగా సేవలందించిన యస్వీ డిగ్రీ, పిజి కళాశాల యాజమాన్యాన్ని ఆర్.డి.ఓ సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి. ప్రసాద్, రెడ్‌రిబ్బన్‌క్లబ్‌మెంబర్లు యం.శివశంకర్, యం.నరేష్‌కుమార్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్యశిబిరం

పంచాయితీ కార్మికులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

బుక్కరాయసముద్రం జూన్ 14 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం 1 దగ్గర శనివారం పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులకు, గ్రామ ప్రజలకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించినట్లు బుక్కరాయసముద్రం పంచాయితీ కార్యదర్శి గ్రేడ్1 (డిడిఒ) టి.పెద్దశ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగ పంచాయితీ పారిశుద్ధ్యకార్మికులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులను పంపిణీచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైద్యాదికారి డాక్టర్ తెహరున్నిసా, సిహెచ్చ్ఓ మోహన్‌రావు, పంచాయితీ కార్యదర్శి టి.పెద్దశ్రీనివాసులు, హెల్త్ అసిస్టెంట్స్ ధనుంజయ, శివానంద, ఎయన్ఎం ఆదినారాయణమ్మ, నాగేంద్ర, రమాదేవి, ఎంఎల్‌హెచ్చ్‌పిలు మణి, యామిని ఆశాకార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

బికెఎస్‌లో మలేరియా మాసోత్సవాలు

మలేరియా వారోత్సవాలు సందర్భంగ ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది.

బుక్కరాయసముద్రం జూన్ 14 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం దగ్గర శనివారం మలేరియా మాసోత్సవాల పై ర్యాలీ నిర్వహించి ప్రజలకు మలేరియా పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగ వైద్యాదికారి తెహరున్నిసా మాట్లడుతూ జూన్ నెలనుండి డిశంబర్ వరకు వర్షాలు వచ్చే కాలం కలుషిత నీరు, మంచి నీటిలో పెరిగే దోమల పై ప్రజలకు అవగాహన ఉండాలన్నారు. మంచినీటిలో పెరిగే దోమలవలన డెంగ్యూజ్వరాలు వచ్చే అవకాశం ఉందని, అలాగే మురికి నీటిలో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో పెరిగే దోమలవల్ల మలేరియా జ్వరాలు వస్తాయని ఇంటి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం వల్ల వైరల్ ఫీవర్స్ వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రజలు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే ప్రైడే పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సిహెచ్చ్ఓ మోహన్‌రావు, పంచాయితీ సెక్రటరీ టి.పెద్దశ్రీనివాసులు, వైద్య సిబ్బంది ధనుంజయ్య, శివానంద, యామిని, మణి, మహిళా ఆరోగ్యకార్యకర్తలు అంజనమ్మ, రమాదేవి, నాగేంద్రమ్మ, తదితిరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దగ్గుపాటి అబద్ధాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు

- మేయర్ మహమ్మద్ వసీం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ మహమ్మద్ వసీం.

అనంతపురం సిటీ, జూన్ 14 ప్రభాతవార్త

అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పదే పదే మాట్లాడే అపద్ధాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ కూటమి నేతలు యేడాది పాలన సంబరాలు చేసుకుంటున్నారని గత ఎన్నికల సమయంలో ఇచ్చిన 143 హామీలలో ఎన్ని అమలు చేశారని ఆయన ప్రశ్నించారు. హామీలు అమలు చేయమని ప్రశ్నిస్తే ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపితే అక్రమ కేసులు పెడుతున్నారని, జర్నలిస్ట్‌గా 50 ఏళ్ల అనుభవమున్న కొమ్మినేని శ్రీనివాసరావుపై అక్రమ కేసులు పెట్టారని సుప్రీంకోర్టు లో కూటమి నేతలకు చెంపపెట్టులా చివరకు న్యాయం గెలిచిందన్నారు. గతంలో వైసీపీ పాలనలో అమ్మ వడి రూ,2 వేలు తగ్గిస్తే ఎవరి ఖాతాలలోకి వెళ్ళిందని నారా లోకేష్ విమర్శించారని, మరి నేడు తల్లికి వందనంలో తగ్గించిన రూ2 వేలు ఎవరి ఖాతాలలోకి వెళ్తోందని ఆయన ప్రశ్నించారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ 15 నెలల ముందు ఇక్కడికి వచ్చారని, 5 ఏళ్ల వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధిపై తాము ఎన్ని సార్లు చెప్పినా ఎక్కడా అభివృద్ధి లేదు అంటూ పదే పదే అపద్ధాలు చెప్పడం అలవాటుగా మార్చుకున్నారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మున్సిపల్ నిధులు కాకుండా కేంద్ర, రాష్ట్ర నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసిన సోమలదొడ్డి నుండి పాతురు వరకు గుత్తి రోడ్ ఫోర్ లైన్, జేఎన్టియు రోడ్ నుండి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ రోడ్ బళ్లారి బైపాస్ నుండి పంగల్ రోడ్ వరకు ఫోర్ లైన్ రోడ్ లకు ఎమ్మెల్యే దగ్గుపాటి తానే చేసినట్లు చెప్పుకునేలా ఉన్నారని ఎద్దేవా చేశారు. మీరు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పుకోవాలని మీ మాటలు విని ప్రజలు నవ్వుకుంటున్నారని పేర్కొన్నారు. తన హయాంలోనే జాబ్ మేళా జరిగినట్లు ఎమ్మెల్యే మాట్లాడుతున్నారని గతంలో కూడా వైసీపీ హయాంలో జాబ్ మేళాలు చాలా జరిగాయని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో అనంత వెంకటరామిరెడ్డి హయాంలో నగరంలో 5 ఏళ్ళలో ప్రశాంతంగా ఉందని నేడు కూటమి యేడాది పాలనలో పోలీసులను అడ్డుపెట్టుకుని అరచకాలు, దౌర్జన్యాలు, కబ్జాలు చేస్తున్నారని విమర్శించారు. వైసీపీ ఐదేళ్ళ పాలనలో 50 డివిజన్‌ల పరిధిలో జరిగిన అభివృద్ధి. వనుల నివేదికను తయారు చేయించామని, మీకు కూడా ఒక బుక్ పంపిస్తాం ఆయా డివిజన్ లలో పర్యటనకు వెళ్ళినపుడు వాటిని చూసుకోవాలని సూచించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పదే పదే అపద్దాలు చెప్పడం మానేసి మీరు చేసింది చెప్పుకోవాలని, అభివృద్ధికి తాము కూడా సహకరిస్తామని పేర్కొన్నారు మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ మాట్లాడుతూ కూటమి నేతలు సంబరాలు చేసుకునే ముందు ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుకు యేడాది ఎందుకు పట్టిందో ఆలోచించాల న్నారు. గతంలో జగన్ పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు జగన్ పార్టీని భూస్థాపితం చేయాలని మాట్లాడు తున్నారని, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జనం నుండి వచ్చారని ఆయనను భూస్థాపితం చేయడం ఎవరి తరం కాదని, గతంలో ఆ ప్రయత్నం చేసిన పార్టీలు అడ్రస్ లేకుండా పోయాయన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు నరసింహులు, కమల్ భూషణ్, శ్రీనివాసులు, రహంతుల్లా, సంపంగి రామాంజినేయులు, అనిల్ కుమార్‌రెడ్డి, కో అప్షన్ సభ్యులు శంషుద్దీన్, నాయకులు రామచంద్ర, రియాజ్, కాకర్ల శీనా, దాదు, కుళ్లయిస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఐఆర్‌సిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవ వేడుకలు

మెమొంటో అందచేస్తున్న దృశ్యం

అనంతపురం కలెక్టరేట్, జూన్ 14 ప్రభాతవార్త

అనంతపురం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వరల్డ్ బ్లడ్ డోనర్స్ డేను శనివారం ఘనంగా జరుపుకుంది. వివిధ సేవా సంస్థలు, రక్తదాన శిబిరాల నిర్వాహకుల సేవలను గుర్తించి, సన్మానించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ తరపున ఆర్డీఒ గుత్తా కేశవనాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొని అవార్డు గ్రహీతలను సన్మానించారు. కార్యక్రమం మొదట పవర్‌గ్రిడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సహాయంతో కొనుగోలు చేసిన ప్లేట్‌లెట్ అజిటేటర్, ఇంక్యుబేటర్‌లను ఆవిష్కరించారు. మోబిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అందించిన పరికరాలు ప్రారంభించారు. అనంతరం వివిధ స్వచ్ఛంధ సంస్థలు, రక్త దాన సంఘాలు, సంస్థలు, కంపెనీలు, తదితర 81 రక్తదాన శిబిర నిర్వాహకులకు కృతజ్ఞతగా మెమెంటోలు బహుకరించారు. ఐఆర్‌టిఎస్ ఛైర్‌పర్సన్ కాపు భారతి మాట్లాడుతూ అనంతపురం రాష్ట్ర స్థాయిలో మూడో స్థానంలో వుందని, అందరి సహకారంతో మొదటి స్థానం సాధిస్తామన్నారు. పవర్‌గ్రిడ్ ఏటిఎం వెంకన్న, సిఆర్ఎస్ ప్రజలకు మరింత సహాయం చేస్తామని తెలిపారు. ఈ ఏడాది కూడా రక్తదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తామన్నారు. వైస్ ఛైర్మన్ డాక్టర్ బి. లక్ష్మణప్రసాద్ రక్త గ్రూపులు, రక్త సంబంధిత వ్యాధుల గురించి వివరించి, త్వరలో ఐఆర్‌సిఎస్ తలసేమియా ట్రాన్స్‌ఫ్యూజన్ సౌకర్యం ప్రారంభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమములో అసిస్టెంట్ కమీషనర్ సుందరరాజు, వివిధ సంస్థల ప్రతినిధులు, అధికారులు, నాయకులు, స్వచ్ఛంద సేవకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలను పరిష్కరిస్తూ వారి సంక్షేమానికి పాటుపడుతాం

- మండల వ్యవసాయ అధికారిగా బాధ్యతలు చేపట్టిన విజయర్‌కుమార్

పామిడి, జూన్ 14 ప్రభాతవార్త

విజయ్‌కుమార్

రైతుల సమస్యలను పరిష్కరిస్తూ వారి సంక్షేమానికి పాటుపడుతామని మండల వ్యవసాయ అధికారి విజయ్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని వ్యవసాయ కార్యాలయం నందు శనివారం మండల వ్యవసాయ అధికారిగా విజయ్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ మండల వ్యవసాయ అధికారిణిగా విధులు నిర్వహిస్తున్న లీనా వసుంధరను గుంతకల్లు బదిలీ చేసిన వ్యవసాయశాఖ కమీషనర్ ఆమె స్థానంలో అనంతపురం డిఆర్‌సిలో ఉన్నటువంటి విజయ్‌కుమార్‌ను నియమించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశెనగ విత్తన పంపిణీ కోసం రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, మొబైల్‌ఫోన్ తీసుకెళ్ళి రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకుని ప్రభుత్వ సబ్సిడీ మినహా మిగిలిన సొమ్మును చెల్లించి వేరుశెనగ విత్తనాలను పొందాలని కోరారు. ప్రభుత్వం రైతులకు ప్రవేశపెడుతున్న పథకాలను రైతు సేవా కేంద్రాల ద్వార అందిస్తున్నామని తెలియజేస్తూ అన్నదాత సుఖీభవ పథకానికి 7380 మంది రైతులు అర్హులుగా ఉన్నారని వారి జాబితాను రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచటం జరిగిందని విజయ్‌కుమార్ వెల్లడించారు.

వసతిగృహంలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

- వసతిగృహం వార్డెన్ కే.ఆధినారాయణ

పామిడి, జూన్ 14 ప్రభాతవార్త

కే.ఆదినారాయణ

విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని సాంఘీక సంక్షేమ బాలుర వసతిగృహం వార్డెన్ కే.ఆధినారాయణ పేర్కొన్నారు. పట్టణంలోని సాంఘీక సంక్షేమ బాలుర వసతిగృహంలో ప్రవేశానికి ధరఖాస్తు చేసుకోవాలని శనివారం విలేకరుల సమావేశంలో వార్డెన్ కే.ఆధినారాయణ తెలియజేశారు. సాంఘీక సంక్షేమశాఖ ద్వార నిరుపేద విద్యార్థులకు అన్నివిధాల సౌకర్యాలను సమకూర్చామని మెనూ ప్రకారం పౌష్టికాహారంతో పాటు దుప్పటి, కార్పెట్, ప్లేటు గ్లాస్ ట్రంకుబాక్స్ కాస్మోటిక్ చార్జీలను అందించటం జరుగుతుందన్నారు. విద్యార్థుల కోసం వసతిగృహానికి ఇదివరకు ఎన్నడూలేని విధంగా ప్రత్యేకంగా ముస్తాబు చేయించి మౌళిక వసతులైన త్రాగునీరు, మరుగుదొడ్లు ప్రహరీగోడను నిర్మించి విశాలమైన డైనింగ్‌హాల్ కిచెన్ ఆట స్థలాన్ని నెలకొల్పటం గమనార్హం. ప్రభుత్వ పాఠశాలలో 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యనభ్యశిస్తున్న విద్యార్థులు ధరఖాస్తు చేసుకు నేందుకు అర్హులన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈఅవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ ధరఖాస్తులను 8985040984 సంప్రదించి అందజేయాలని వార్డెన్ కే.ఆధినారాయణ వెల్లడించారు.

తిరుకళ్యాణ నిర్వహిస్తున్న వేద పండితులు

కన్నుల పండుగగా సాగిన జేష్ఠభిషేకం, తీరు కళ్యాణం

అనంతపురం వైద్యం జూన్ 14 ప్రభాతవార్త

సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలుగా వైకుంఠ వాసుని సేవలో ఒకరోజు కార్యక్రమాన్ని క్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరం జేష్ఠ మాసాని పురస్కరించుకొని హౌసింగ్ బోర్డ్ లోని భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు చిన్న జీయర్ స్వామివారి శిష్య బృందం బృందం చే జ్ఞభిషేకం జేష్ఠభిషేకం , తిరూ కల్యాణోత్సవం, తిరుప్పాడ సేవ 108 రకాల హారతులు అనంతరం నారాయణ సేవ నిర్వహించమని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు

విద్యార్థుల భవితకు భరోసా తల్లిదండ్రులకు చేయూత

- చంద్రబాబు, పవన్‌కళ్యాన్ చిత్రపటాలకు క్షీరాభిషేకం

చంద్రబాబు, పవన్‌కళ్యాన్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న జనసైనికులు.

పామిడి, జూన్ 14 ప్రభాతవార్త

విద్యార్థుల భవితకు భరోసా తల్లిదండ్రులకు చేయూతను అందించటమే ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం లక్ష్యం అని జనసేనపార్టీ నాయకులు కత్రిమల సుబ్బు పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన అధికారాన్ని చేపట్టిన ఏడాదిలోపే 80 శాతం అమలు చేసిన ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వానిదే అంటూ ఒకేరోజు ఇంటిలో ఎంతమంది పిల్లలు విద్యనభ్యశిస్తున్నారో వారందరికీ తల్లికి వందనం పథకం కింద డబ్బును జమ చేసి దేశంలోనే రికార్డును సాదించిందంటూ జనసేనపార్టీ నాయకులు కత్రిమల సుబ్బు ఆధ్వర్యంలో జనసైనికులు శనివారం సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి సంబరాలను జరుపుకున్నారు. ఈసందర్భంగా జనసేనపార్టీ నాయకులు కత్రిమల సుబ్బు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు వెన్నుదన్నుగా తల్లికి వందనం పథకం నిలుస్తుందన్నారు. దేశంలోనే ఏ ప్రభుత్వం చేయని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత ఎన్డీఏ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధిని చూసి ఓర్వలేకనే వైసీపీ అనవసరపు రాద్ధాంతం చేస్తుందని ఎన్డీఏ ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత వైసీపీ లేదన్నారు. ఈకార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు అడ్వకేట్ సతీష్, శరత్, జగదీష్, షేక్షావలి, వడ్డే రాము, జమీర్, అబ్దుల్, వెంకటరెడ్డి, కుళ్ళాయప్ప, హోటల్ సాయి, చిన్నఅశోక్, మధుసూదన్, సూర్య, ఆటో సిద్ద పాల్గొన్నారు.

యోగాను పాటిస్తూ ఆరోగ్యాన్ని బాగుపర్చుకోవాలి

యోగా చేస్తున్న ఎంపిడిఓ భాస్కర్, పాల్గొన్నగ్రామస్తులు

శింగనమల, జూన్ 14 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు యోగాను రోజు పాటిస్తూ ఆరోగ్యాన్ని బాగు పర్చుకోవాలని ఎంపిడిఓ భాస్కర్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఆయన టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, తరిమెల వైద్యాధికారి డాక్టర్ శంకర్‌నాయక్ నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఆదినారాయణలతో కలిసి యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ యోగాను రోజూ పాటించాలని, యోగా కార్యక్రమం చక్కటి అవగాహనతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రమణయాదవ్, సచివాలయ ఉద్యోగులు, అంగన్‌వాడీ కార్యకర్తలు భారతి, ప్రమీళ, రుషింగమ్మ, ఆదిలక్ష్మి, మహిళా పోలీస్ శిల్ప, తదితరులు పాల్గొన్నారు.

ఈడిగ శ్రీనివాసులు మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు

- టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్

ఈడిగ శ్రీనివాసులు మృతదేహానికి నివాళులు ముంటిమడుగు కేశవరెడ్డి

శింగనమల, జూన్ 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని సలకం చెరువు గ్రామానికి చెందిన టిడిపి జిల్లా పార్లమెంట్ కోశాధికారి ఈడిగ శ్రీనివాసులు గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవరాం మరణించారు. విషయం తెలుసుకుని శనివారం ఆయననివాసానికి టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, ఉమ్మడి అనంతపురం జిల్లా ఏడిసిసి బ్యాంకు చైర్మన్ కేశవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే యామినిబాల, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసనాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కాటప్పగారి రామలింగాంరెడ్డి తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు.

యోగా తోనే మానసిక ప్రశాంతత

ప్రజలతో కలసి యోగా చేస్తున్న కార్యదర్శి

అనంతపురం రూరల్, జూన్ 14 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం కురుకుంట గ్రామంలో నివసించే ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ప్రతిరోజు ప్రతి ఒక్కరు యోగ చేయడం వల్ల ఆరోగ్యం పదిలంగా ఉంచుకోవడంతో పాటు మానసిక ప్రశాంతత పొందవచ్చని కురుకుంట పంచాయతీ గ్రేడ్ 2 కార్యదర్శి సర్దార్ వలి తెలియజేశారు. శనివారం కురుకుంట గ్రామ పంచాయతీ లో నివసించే ప్రజలతో యోగాసనాలు చేయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నెలరోజులపాటు మే 21 నుంచి జూన్ 21 వరకు జిల్లాలో యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని దివ్యాంగుల రాష్ట్రస్థాయి యోగా దినోత్సవం సందర్భంగా శనివారం కురుకుంట గ్రామపంచాయతీలోని సచివాలయంలో గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది, కార్మికులతో కలిసి యోగాసనాలు వేయడం జరిగిందని ఈ యోగాతో ఆనందం, ఆరోగ్యం పదిలంగా ఉంచుకోవడం తో పాటు మానసిక ప్రశాంతత పొందవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, ప్రజలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబునాయుడుకు రుణపడి ఉంటాం

కేక కట్ చేస్తున్న మహిళలు టిడిపి నాయకులు

అనంతపురం రూరల్, జూన్ 14 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి రాష్ట్రంలోని తల్లులకు ఇచ్చిన మాట ప్రకారం ఇంటిలో ఎంతమందికి ఉంటే అంతమందికి తల్లికి వందనం వేయడం జరిగిందని వారికి కృతజ్ఞతలు తెలుపుతూ అనంత రూరల్ మండలం కందుకూరు గ్రామపంచాయతీలోని విద్యార్థుల తల్లులు, టిడిపి నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్, పరిటాల రవి, సీఎం నారా చంద్రబాబు నాయుడు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో రాష్ట్రంలోని ఎంతమంది విద్యార్థులు ఉన్న వారందరికీ మేము అధికారంలోకి వచ్చిన తర్వాత తల్లికి వందనం పథకం పర్తింపజేసి విద్యార్థుల తల్లి అకౌంట్లో అమోంట్ జమ చేయడం జరుగుతుందని ఆమె ఇవ్వడం జరిగిందని ఆయన ఇచ్చిన హామీ మేరకు ఆ పథకాన్ని నెరవేరుస్తూ ఇంటిలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్న వారి అందరికీ తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల తల్లి అకౌంట్లో అమోంట్ జమ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట నేర్పించిన సందర్భంగా ఎన్టీఆర్, పరిటాల రవి, సీఎం, డిప్యూటీ సీఎం, రాప్తాడు ఎమ్మెల్యే, చిత్రపటానికి పిల్లలతో కలిసి పాలాభిషేకం చేసి అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి అనంతపురం రూరల్ మండలం కన్వీనర్ జింకా సూర్యనారాయణ, మరియు క్లస్టర్ ఇంచార్జ్ రాగే మురళి మోహన్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పెద్దన్న, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యోగా చేయండి ఆరోగ్యంగా జీవించండి

ప్రజలతో కలసి యోగా చేస్తున్న కార్యదర్శి

అనంతపురం రూరల్, జూన్ 14 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం రాచా నపల్లి గ్రామంలో నివ

04ATP13_04ATP13.qxd 14-06-2025 PM 10:27 Page 1

సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్న ఎమ్మెల్యేలు

ఎమ్మెల్యేలకు సత్యసాయి చిత్రపటాన్ని అందజేస్తున్న పల్లె

పుట్టపర్తి టౌన్, జూన్ 14, ప్రభాతవార్త

ప్రశాంతి నిలయంలో జనసేన పార్టీ శాసనసభ్యుడు ఆరని శ్రీనివాసులు, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకోన్నారు. శనివారం వారి పుట్టపర్తికి చేరుకోగా వారికి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జనసేన నాయకులు స్వాగతం తెలిపారు. బాబా సమాధి దర్శనం అనంతరం వారు టిడిపి కార్యాలయానికి చేరుకున్నారు. వారికి టిడిపి జనసేన నాయకులు శాలువాలతో సన్మానించి బాబా చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల గోరంట్ల మండలం, కల్లి తండాకు చెందిన మురళి నాయక్ వీర జవాన్ పాకిస్తాన్ యుద్ధంలో వీరమరణం పొందిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా గత నెలలో ఆ కుటుంబాన్ని పరామర్శించడానికి వచ్చిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 25 లక్షలు ప్రకటించారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తన సొంత నిధులతో చెక్కు పంపించారని ఆ కుటుంబానికి ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, బేకరీ నాయుడు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి పత్తి చంద్రశేఖర్, ఆ పార్టీ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే జె.సి

గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

పెద్దవడుగూరు, జూన్ 14 ప్రభాతవార్త

మండలంలోని రావులుడికి గ్రామంలో శనివారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని వాటికి పరిష్కారం చూపించాలని



సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే జె.సి

అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి మాట్లాడుతూ డ్రైనేజి సమస్యపై ప్రజలకు అవగాహన కల్పించారు. మండలంలో ఎక్కడ సమస్యలు నెలకొన్నా తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని ఆయన ప్రజలకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టిడిపి, జనసేన. బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

విశేష అలంకరణతో కూడిన ఆంజనేయస్వామి

బొమ్మనహాల్ జూన్ 14 ప్రభాతవార్త:

మండలంలోని ప్రసిద్ధిగాంచిన ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామికి శనివారం పూజలు ఘనంగా జరిగాయి నేవుకల్లు ఆంజనేయస్వామి వారికి శనివారం విశేష పూజా కార్యక్రమాలు చైత్రపౌర్ణమి శుక్లపక్షము పాల్యమే సందర్భంగా స్వామివారి విశేషంగా పంచామృత అభిషేకము వెండి పూజా అలంకరణ విశేషాలంకారము కుంకుమ సింధూరంతో అర్చన నైవేద్యము సాయంకాలం స్వామివారి పల్లకి సేవ మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది ఈ సందర్భంగా నేమకల్లు ఆంజనేయ స్వామి ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ ఆచార్యులు మరియు ఉప ఆశ్చర్యాలు సంతోష్ కుమార్, మరియు భక్తులు పాల్గొన్నారు.

ఆర్డిటి పరిరక్షణ పాదయాత్రకు సిడబ్ల్యూసి రఘువీరారెడ్డి రాక

కళ్యాణదుర్గం, జూన్ 14 ప్రభాతవార్త

ఆర్డిటి పరిరక్షణ కోసం ఎస్ సి ఆర్ ఏ నిధుల రెన్యువల్ కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య 11 రోజులుగా సాగిస్తున్న పాదయాత్రకు సంఘీభావం ప్రకటించేందుకు ఆదివారం సిడబ్ల్యూసి సభ్యులు నీలకంఠాపురం రఘువీరారెడ్డి విచ్చేస్తున్నట్లు పార్టీ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. కళ్యాణదుర్గం మండలం బాల వెంకటాపురం నుండి ప్రారంభమయ్యే పాదయాత్రకు రఘువీరారెడ్డి హాజరు అవుతారని తెలిపారు. కనుక పాదయాత్రను జయప్రదం చేసేందుకు ఆర్డిటి సంస్థను రక్షించుకునేందుకు పెద్ద ఎత్తున ప్రజలు రాజకీయాలకు అతీతంగా నాయకులు కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు.

తల్లికి వందనంపై వైసీపీ నేతల దిగజారుడు ఆరోపణలు

- మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు

అనంతపురం న్యూటౌన్, జూన్ 14 ప్రభాతవార్త

నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో శనివారం మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మడకశిర శాసనసభ్యులు, టీటీడీ బోర్డు మెంబర్ ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ.. ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం కార్యక్రమం కింద రూ.15 వేలు ఇస్తుంటే వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తూ విద్యార్థులకు తీరని ద్రోహం చేస్తున్నారన్నారు. రూ.2 వేలు లోకేష్ జేబుల్లోకి పోయాయంటూ వైసీపీ నేతలు దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారు. వైసీపీ పాలనలో రూ.13 వేలు ఇచ్చారు. అంటే రూ.2 వేలు జగన్ జేబుల్లోకి పోయాయా? తాడేపల్లి ప్యాలెస్‌కు చేరాయా? జగన్ పాలనలో 42 లక్షల మందికి మాత్రమే ఇస్తే కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం ఇస్తోందన్నారు. కుటుంబంలో ఒక్కరికే అనే షరతు పెట్టి పేద, మధ్య తరగతి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను జగన్ మోహన్ రెడ్డి మానసికంగా వేధింపులకు గురి చేసిన విషయం వాస్తవం కాదా? కేజి నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తాను.. ఎంతవరకు చదవుకుంటే అంతవరకు చదివిస్తాను.. మేనమామగా

మాట్లాడుతున్న మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు

చెబుతున్నాను" అని మాటలు చెప్పి బడుగు బలహీన, మైనార్టీ వర్గాలకు చందిన 12 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేసింది మీరు కాదా? 2019 ఎన్నికల ప్రచారంలో "మీ ఇంట్లో ఇద్దరు పిల్లల్ని బడికి పంపండి ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున ఇస్తాము" అంటూ భారతి రెడ్డి ప్రచారం చేయలేదా? అధికారంలోకి వచ్చాక ప్రతి కుటుంబంలో ఒక్క విద్యార్థికే రూ.13వేలు ఇస్తామంటూ నాలుక మడతబెట్టింది నువ్వు కాదా జగన్ రెడ్డి? పారదర్శకతకు పెద్దపీట వేస్తూ అర్హత ఉన్న ప్రతి విద్యార్థికీ లబ్ది చేకూరుస్తుంటే బెంగళూరులో కూర్చొని జగన్ రెడ్డి విష ప్రచారం చేస్తున్నాడన్నారు. ప్రతి విద్యార్థి చదువుకునేందుకు దోహదపడే విధంగా నేరుగా వారి తల్లి/సంరక్షకుని ఖాతాలో డబ్బులు వేస్తుంటే స్వాగతించకుండా తప్పుడు ప్రచారాలు చేయడం జగన్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. వైసీపీ హయాంలో ఈ పథకం కోసం కేవలం రూ.5 వేల కోట్లు ఖర్చు పెడితే.. కూటమి ప్రభుత్వం రూ.10 వేల కోట్లు మేరా ఖర్చు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తోందన్నారు. రూ.2 వేలు లోకేష్ బాబు కొట్టేశారంటూ వైసీపీ చేస్తున్న దుష్ప్రచారంపై జగన్ మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. విద్యార్థులకు పెట్టే చిక్కీలు, కోడుగుడ్డులు, కందిపప్పులో కూడా కమిషన్లు తీసుకున్న నీఛ చరిత్ర మీది అన్నారు. గత ప్రభుత్వంలో అమ్మ ఒడి నిధులు ఎప్పుడు పడతాయా అని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వేచి చూసేవారన్నారు. నేడు పాఠశాలలు ప్రారంభమైన రోజునే విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి నగదు జమయ్యాయంటే విద్యార్థులపట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతోందన్నారు. విద్యార్థులు, వారు తల్లిదండ్రులు సంతోషంగా ఉంటే జగన్ రెడ్డి కో మాత్రం కలల్లో నిప్పులు పోసుకుంటోందన్నారు. అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులకు తల్లికి వందనం మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని మడకశిర ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

సౌందర్యాత్మక విమర్శకుడు తూముచెర్ల రాజారామ్

- ప్రముఖ రచయిత డా.శాంతి నారాయణ వెల్లడి - నా హృదయ కంపనలకు అక్షర రూపమే తేనె పూల మీద తుమ్మెద అన్న రాజారాం

అనంతపురం, జూన్ 14 ప్రభాతవార్త బ్యూరో

వస్తు దృష్టితో కాకుండా సౌందర్యాత్మక దృష్టితో ప్రముఖ కవి, విమర్శకుడు తూముచర్ల రాజారామ్ "తేనె పూల మీద తుమ్మెద" కవితాంతరంగ పరామర్శ వ్యాసాల సంపుటిని రచించారని ప్రముఖ కవి డాక్టర్ శాంతినారాయణ అభిప్రాయపడ్డారు. రాజారాం సౌందర్య సౌందర్యాత్మక విమర్శకుడని ఆయన అభిప్రాయపడ్డారు. తేనె పూల మీద తుమ్మెద పుస్తక ఆవిష్కరణ సభ స్థానిక ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాల ఆడిటోరియంలో జరిగింది. పుస్తకాన్ని రాధా స్కూల్ ఆఫ్ లర్నింగ్ కరస్పాండెంట్ వేలూరి జయచంద్ర దంపతులు ఆవిష్కరించారు. పుస్తక ఆవిష్కర్త జయచంద్ర మాట్లాడుతూ..రాజారామ్ గంపలకొద్దీ కవిత్వాన్ని మన తలపై ఉంచారు, దానిని అధ్యయనం చేయడం సాహితీవేత్తల బాధ్యత అని పేర్కొన్నారు. నక్షత్ర మాలికలా 27 మంది కవుల కవిత్వాలను విశ్లేషించిన రాజారామ్ గ్రంథం కవిత్వాన్ని అనుభవించే దిశగా దారి చూపే సైన్ బోర్డులా విశిష్టంగా ఉందని ప్రముఖ ఉపన్యాసకులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు జి.ఎల్.ఎన్. ప్రసాద్ తెలియజేశారు. సాహితీ లోకానికి అంతగా పరిచయం లేని కవుల కవిత్వాలను చదివి, అనుభవించి వాటి సారాన్ని "తేనె పూల మీది తుమ్మెద"లా అనంత సాహితీ లోకానికి పరిచయం చేసిన రాజారామ్ కృషి అభినందనీయమని "స్పందన" అనంత కవుల వేదిక ప్రధాన కార్యదర్శి వి.చంద్రశేఖర శాస్త్రి అభిప్రాయపడ్డారు. విమర్శకు ఒక శిల్పం ఉందని దాన్ని పట్టుకోవడంలో రాజారామ్ విజయం సాధించారని పుస్తకాన్ని సమీక్షచేసిన డా.అంకెశ్రీనివాస్ విశ్లేషించారు. కవుల కవిత్వాన్ని బ్రతికించే నేర్పు, విమర్శకునికి అవసరమైన సహృదయత రాజారామ్‌లో పుష్కలంగా ఉన్నాయని తన సమీక్షలో తెలియజేశారు. నా పఠనానుభవం ఆధారంగా ఆయా కవుల్ని చదివినప్పుడు కలిగిన నా హృదయ కంపనలకు అక్షర రూపమే "తేనె పూల మీద తుమ్మెద" కవిత్వ విమర్శ వ్యాసాల సంపుటి అని రచయిత తూముచర్ల రాజారామ్ సభకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.రాధేయ, ఉప్పరపాటి వెంకటేశులు, తరిమెల అమరనాథ రెడ్డి, జయరామప్ప, జి.ర.సం.అధ్యక్షులు సురేష్, కథకుడు రాయుడు, గంగిరెడ్డి అశ్వర్థ రెడ్డి విమర్శక రచయిత రాజారామ్‌కు అభినందనలు తెలియజేసి సన్మానించారు. విమల శాంతి సాహిత్య సేవా సమితి, కవి సంగమం, "స్పందన" అనంత కవుల వేదిక సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజ్ఞా సురేష్, జూటూరి షరీఫ్, టీ.వీ రెడ్డి, కంబన్న, వన్నప్ప, మధుర శ్రీ, నాగ లింగయ్య, బోస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తక ఆవిష్కరణ సభలో కవులు శాంతి నారాయణ, రాజారామ్, శాస్త్రి తదితరులు

జగన్ అసత్య ప్రచారాలు మానుకో

- మైనార్టీ సంక్షేమానికి ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో ఉన్నారు

- మైనార్టీ పాలిటెక్నిక్..రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి, జూన్ 14 ప్రభాతవార్త

ఐటి రంగం ఆర్థిక తాత్వ వేత్త రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధి పతంలో దూసుకుపోతున్న సంగతి మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి రెండు కళ్లు తెరిచి చూడాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ హితవు పలికారు. శనివారం కదిరి-హిందూపురం రహదారిలో నిర్మాణంలో ఉన్న మైనార్టీ రెసిడెన్షియల్, పాలిటెక్నిక్ కళాశాలలను ఎమ్మెల్యే తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా అన్ని వర్గాలకు ఎన్‌డిఎ కూటమి సారథ్యంలో సముచిత అభివృద్ధి, సంక్షేమం, ప్రజలకు అందిస్తున్నామన్నారు. సూపర్‌సిక్స్ పథకంలో భాగంగా తల్లికి వందనం పథకంలో భాగంగా ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున ఇంట్లో ఎంత మ ంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లి ఖాతాల్లో నిధులు జమా చేశామన్నారు. త్వరలోనే రైతులకు చెప్పిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవను పెట్టుబడి నిధి కింద అందజేస్తామన్నారు. దీంతోపాటు ఆగస్టు నెలలో మహిళామణుల కోసం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్ని విధాలా కృషి చేస్తున్నారన్నారు. సంక్షేమం, పూల వర్షంలా కురుస్తుంటే కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మాజీ ముఖ్యమంత్రి జగన్, అతని అనుచర వర్గం ఇకిలి చేష్టలు, వికృత విమర్శలు మానుకుని అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఆనందించాలని కందికుంట స్పష్టం చేశారు. ప్రస్తుతం కదిరి నియోజకవర్గంలో మైనార్టీల సంక్షేమం కోసం వారి పిల్లల భవిష్యత్తుకోసం ఒక రెసిడెన్షియల్ పాఠశాల, మరొకటి పాలిటెక్నిక్ పాఠశాలను 2014లో తమ ప్రభుత్వ హయాంలోనే మంజూరు చేశామన్నారు. అప్పట్లో వీటినిర్మాణాల కోసం సుమారు రూ.18 కోట్ల 60 లక్షలనిధులు వెచ్చించి నిర్మాణాలు ప్రారంభిస్తే గత వైసిపి ప్రభుత్వ హయాంలో వాటి నిధులు మంజూరు చేయకుండా అటువైపు కన్నెత్తి చూడకుండా మైనార్టీ సంక్షేమాన్ని పూర్తిగా జగన్ విస్మరించారన్నారు. నిర్మాణంలో ఉన్న కళాశాలలకు అదనపు నిధుల కోసం ఇప్పటికే విద్యాశాఖ మంత్రి నారాలోకేష్, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఫరూఖ్ దృష్టికి తీసుకెళ్లామని, అదనపు నిధులు కూడా మంజూరు చేస్తామని వారు తెలిపారన్నారు. త్వరలోనే రెసిడెన్షియల్ పాఠశాల, పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణాలను పూర్తి చేసి ఈ ఏడాదిలోపే మైనార్టీ విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తామని కందికుంట తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త బావుద్దీన్, టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, ఇంజినీరింగ్ శాఖ అధికారి మల్లికార్జున రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణపు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

ఉరవకొండలో కరెంటు సమస్యకు పరిష్కారమే లేదా..?!

-సరఫరా ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు పోతుందో తెలియని దుస్థితి -చిన్నపాటి గాలి వీచినా, చిరుజల్లులు పడినా సరఫరాలో అంతరాయం -తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఉరవకొండ, పరిసర ప్రాంత ప్రజలు -ప్రజాప్రతినిధులైన సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని వేడుకోలు

ఉరవకొండ, జూన్ 14 ప్రభాతవార్త

ఉరవకొండలో విద్యుత్ సరఫరాలో అధికమైన అంతరాయంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరఫరా ఎప్పుడు ఉంటుందో..ఎప్పుడు పోతుందో కూడా తెలియని దుస్థితి ఇక్కడ నెలకొంది. పగలు, రాత్రి అన్న తేడా లేకుండా గంటల తరబడి సరఫరా నిలిచిపోతోంది. చిన్నపాటి గాలి వీచినా, చిరుజల్లులు పడినా వెంటనే విద్యుత్ సరఫరా ఆగిపోతోందని ఇక భారీ ఈదురు గాలులతో వర్షం పడితే సరఫరాను మళ్లీ ఎప్పుడు పునరుద్ధరిస్తారో తెలియని పరిస్థితులు ఏర్పడుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఉరవకొండలో విద్యుత్ సరఫరాలో సమస్యలు చాలా కాలంగా ఉన్నా ఇటీవలి కాలంలో అధికమవుతున్నాయని మండిపడుతున్నారు. రాత్రిళ్ళు వర్షం కురిసిన సమయంలో సరఫరా నిలిచిపోయి ఎప్పుడో ఉదయం మళ్లీ పునరుద్ధరిస్తున్నారని రాత్రంతా ఉక్కపోత, దోమల బెడదతో సతమతమవ్వాల్సి వస్తోందంటున్నారు. అధికారికంగా కరెంటు కోతల సమయాలు ప్రకటించి సరఫరా నిలిపి వేసినా సరిపోతుందని ఉన్నఫలంగా నిలిపివేస్తే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 16,347 ఉపాధ్యాయల పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీ నిర్వహిస్తూ ఈనెల 1వ తేదీ నుండి పరీక్షలు నిర్వహిస్తుండగా పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు కూడా విద్యుత్ సరఫరాలో అంతరాయంతో వీలు లేకుండా పోతోందని అభ్యర్థులు వాపోతున్నారు. ఇక విద్యుత్ సరఫరాతో నడిచే కూల్ డ్రింక్ షాపులు, ఐస్‌క్రీం పార్లర్లు, ఇతరత్రా వాణిజ్య సముదాల పరిస్థితి దారుణంగా ఉంటోంది. వ్యాపారులు దెబ్బతిని నష్టపోవాల్సి వస్తోందని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకి ఉరవకొండలో అర్థాంతరంగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడానికి కారణాలేంటో, వాటిని ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్థ ం కావడం లేదంటున్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయంపై ప్రజా ప్రతినిధులు స్పందించి మెరుగైన విద్యుత్ సరఫరా జరిగేలా అవసరమైన చర్యలు తీసుకునేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

కొనసాగుతున్న టీచర్ల బదిలీల ప్రక్రియ

కౌన్సిలింగ్ కేంద్రంలో త్రాగునీరు లేక ఇబ్బందులు

కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులు

అనంతపురం న్యూటౌన్, జూన్ 14 ప్రభాతవార్త

నగర శివారు ఆర్డిటి ఆడిటోరియంలో ప్రైమరీ స్కూల్ టీచర్ల బదిలీల ప్రక్రియ కొనసాగుతుంది. అందులో భాగంగా శుక్రవారం వరుస క్రమ సంఖ్య 1801 నుండి 3000 వరకు ఉపాధ్యాయులకు మాన్యువల్ కౌన్సిలింగ్ ప్రక్రియను అర్ధరాత్రి వరకు నిర్వహించారు. జిల్లా అబ్జర్వర్ సుబ్బారావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు, శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి కిష్టప్ప ఆధ్వర్యంలో బదిలీల కౌన్సిలింగ్ ప్రక్రియను చాలా పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించారు. ఒక ఉపాధ్యాయుడు తన భార్యతో పాటు ఇద్దరు కంపల్సరీ బదిలీ అని, స్పౌజ్

కౌన్సెలింగ్‌కు హాజరైన ఉపాధ్యాయుడు

అని చెప్పి పామిడి మండలానికి బదిలీ అయ్యారని, ఆయన భార్య ధర్మవరం పట్టణంలో మునిసిపల్ స్కూల్లో పనిచేస్తుందని, ఆమె. కంపల్సరీ కాదని, కావున విచారించి చర్యలు తీసుకోవాలని ఏపీటీఎఫ్ నాయకులు గురువారం సాయంత్రం డీఈఓ కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. త్రాగునీరు లేక ఇబ్బందులు: ప్రైమరీ స్కూల్ టీచర్ల బదిలీలు జరుగుతున్న కౌన్సిలింగ్ కేంద్రం వద్ద ఉపాధ్యాయులకు త్రాగునీటి వసతి కల్పించాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులదే. అయినా కూడా అధికారులు ఇలాంటి నీటి వసతి కల్పించకపోవడంతో ఉపాధ్యాయులు ఇబ్బందులు పడ్డారు. చేసేది ఏమీ లేక బయటకు వెళ్లి కొనుగోలు చేసి త్రాగాల్సి వచ్చింది. గత మూడు రోజులుగా బల్లిలా మాన్యువల్ కౌన్సిలింగ్ ప్రక్రియ కొనసాగుతుంది. ప్రతిరోజు దాదాపు 1000 మంది ఉపాధ్యాయులు కౌన్సిలింగ్ కు హాజరవుతున్నారు. అయినా కూడా ఏలాంటి త్రాగునీటి వసతి కల్పించలేదు. ఈ ప్రక్రియ ఇంకా ఒక రోజు కొనసాగే అవకాశం ఉంది. కనీసం ఇప్పటికైనా ఉపాధ్యాయులకు త్రాగునీటి వసతి కల్పించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు. కౌన్సిలింగ్ కేంద్రం మార్పు ప్రస్తుతం ప్రైమరీ స్కూల్ టీచర్ల బదిలీ కౌన్సిలింగ్ కేంద్రం గా నగర శివారు పంగల్ రోడ్డు వద్ద ఉన్న ఆర్టీటీ ఆడిటోరియం ను ఎంపిక చేశారు. అయితే ఈ ఆడిటోరియంలో ఆదివారం ఒక ఫంక్షన్ ఉండటం వలన ఇక్కడే పంగల్ రోడ్డు వద్దనే ఉన్న విన్సెంట్ డిపాల్ స్కూల్‌లో ఆదివారం 3001 నుండి 4288 వరకు ఉన్న ఉపాధ్యాయులకు మాన్యూవల్ కౌన్సిలింగ్ ప్రక్రియను ఉదయం 9 గంటల నుండి నిర్వహిస్తున్నామని, ఈ విషయాన్ని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు గమనించారని డీఈఓ ఎం. ప్రసాద్ బాబు కోరారు.

మరీ ఇంత నిర్లక్ష్యమా..!!

- ప్రమాదం జరిగి 12 రోజులు గడిచినా జంపర్‌ను తొలగించని విద్యుత్ అధికారులు

- అధికారుల తీరుపై విస్మయం వ్యక్తం చేస్తున్న ప్రజలు

జంపర్‌ను ప్రధాన లైనుకు కనెక్ట్ చేసిన దృశ్యం (అంతర్ చిత్రం)

గుంతకల్లు, జూన్ 14 ప్రభాతవార్త

"నవ్విపోదురు గాక మాకేంటి సిగ్గు"అన్న చందంగా వుంది విద్యుత్ అధికారుల తీరు. మరమ్మతులు చేస్తూ ఫోల్ టు ఫోల్ కాంట్రాక్టు కార్మికుడు మస్తాన్ ఈ నెల 7న స్తంభం మీది నుండి కిందపడి తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ఈ ఘటన జరిగి 12 రోజులు గడిచినా ప్రమాదం జరిగిన ఫీడర్ వద్ద ప్రధాన లైన్‌కు కనెక్ట్ చేసిన జంపర్‌ను అలాగే వుంచేశారు. ఒక ప్రాంతంలో ప్రమాదం జరిగితే అధికారులు అప్రమత్తమై ఎలా జరిగింది, ఎందుకు జరిగింది, అని ఆరా తీసి పొరపాటున సరిచేసుకోవాలి కానీ అటువైపు కనీసం కన్నెత్తి చూడకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దంపడుతోంది. ఈ విషయంపై ప్రజలు అధికారులపై దుమ్మెత్తి పోస్తున్నారు. మరో వ్యక్తికి ప్రమాదం జరిగితే తప్ప వారిలో చలనం రాదేమోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ యార్డ్ వద్ద వున్న సీరిస్ ఏబీ స్విచ్ 11కెవి ప్రధాన లైన్ నుండి పాత గుంతకల్లుకు విద్యుత్ సరఫరా అవుతోంది. అయితే ఈ నెల 7న పాత గుంతకల్లులో మరమ్మతుల నిమిత్తం ఎల్సి తీసుకున్నారు. ఫీడర్ వద్ద ఓపెన్ కావాల్సిన మూడు ఏబీ స్విచ్చుల్లో కేవలం రెండు మాత్రమే ఓపెన్ అయ్యాయి. మరో ఏబీ స్విచ్ ఓపెన్ కాలేదు. ఈ పొరపాటును లైన్ ఇన్‌స్పెక్టర్ పరిశీలించకుండా కాంట్రాక్ట్ కార్మికుడిని పనికి పురమాయించాడు. దీంతో విద్యుత్ సరఫరా కావడంతో కార్మికుడు కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. అప్పటి కాంట్రాక్టర్ జంపర్‌ను ప్రధాన లైన్‌కు కనెక్ట్ చేయడంతోనే విద్యుత్ సరఫరా అయిందని సదరు లైన్ ఇన్‌స్పెక్టర్ చెబుతున్నాడు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదం జరిగిన ఫీడర్ వద్ద ప్రధాన లైనుకు కనెక్ట్ చేసిన జంపర్‌ను తొలగించి ఏబీ స్విచ్‌లు ఓపెన్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

గేట్స్ కళాశాల డైరెక్టర్ వి.కె శ్రీవాణికి ఘన సన్మానం

గుత్తి, జూన్ 14 ప్రభాతవార్త

ప్రజల సంక్షేమం, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధతో స్వచ్ఛందంగా గేట్స్ కళాశాల యాజమాన్యం ఎన్నో విడతలుగా రక్తదాన శిబిరాలు నిర్వహించారని రెవెన్యూ డివిజనల్ అధికారి గుత్తా కేశవనాయుడు పేర్కొన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకుని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ వికె శ్రీవాణిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం కొన్నిదశాబ్దాలుగా స్వచ్ఛందంగా రక్తదానశిబిరాలు నిర్వహించి, వేలమందికి ప్రాణదాతలుగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ సంస్థల ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గేట్స్ కళాశాల డైరెక్టర్‌ను సన్మానించిన దృశ్యం